# భరణం

## - బమ్మిడి జగదీశ్వరరావు

**"నే**యం అన్నేయమే... ఈ కోరుట్లంట అదే జరగతంది, మీ లాయర్లా అదే సెప్పుతన్నారు. వూవూ అదే ఇంతన్నాము. పేరుకు నేయ 'దేవతే'... ఆడదాయే! ఆ యాడదానికి కళ్లకి గుడ్డకట్టినట్టుగానే మాయాడోళ్ళకి ఈనేయం కాళ్ళూ సేతులు కట్టేసింది. మూతీమోర కుట్టేసింది. నేయమొక్కటే కాదు ఈ లోకమే ఇలాగుంది''.

**పో**లమ్మ పెంటపోలమ్మ అమ్మోరులా వుంది, ఆ గొంతు యాభై ఏళ్ళావిడ గొంతులా లేదు.

మునుస్వామి లోకాన్ని సర్దలేక తన నల్లకోటుని సర్దుకున్నాడు. కళ్ళద్దాల్ని సర్దుకున్నాడు. చేతిలో ఫైలుని సర్దుకున్నాడు.

పోలమ్మ చూసిన చూపుకి మునుస్వామి నోరెత్తలేదు. కనె్రప్పలెత్తలేదు. కోర్టు ఆవరణంతా పరికించి చూశాడు. అతనికి జూని, జూలోని జంతువులను చూసినట్టనిపించింది. పోలమ్మని ఏ జంతువుతో పోల్చాలో అతనికి తేలలేదు. అతగాడ్ని అతగాడే తల్చుకుంటున్నప్పుడు నక్క ఎందుకో గుర్తుకు వచ్చింది.

''నమస్కారమండీ...'' అప్పుడే వచ్చిన ఓ యువతి నమస్కారం చేస్తే, తల కదిపి నమస్కారాన్ని అందుకున్నాడు. మునుస్వామి. విషయం చెప్పమన్నట్టుగా ఆమె వేపు చూశాడు. పోలమ్మ శాంతపడుతూ ఆమె వేపే చూసింది.

''ఆయనతో విడాకులు పడ్డాక ఈ ఏడేళ్ళ లోనూ ఎప్పుడూ ఇలాగ జరగలేదు. మూడు నెలలుగా డబ్బులు అందలేదు. ఏమి,జరిగిందోనని ఒకటి రెండు నెలలు ఆగాను. వాకబు చేశాను. ఆయన పెళ్ళాంపిల్లలతో క్షేమమే. మరెందుకు డబ్బులు పంపలేదో తెలీదు. అయినా వచ్చేది ఎంతో మీకూ తెలుసు. అయిదొందలు నాకు, పిల్లాడికి ఏడేళ్ళు నిండినా రెండొందల యాభయ్యే. మొత్తం ఏడొందల యాభై.నేను చదివిన చదువుకు ఒకటి నుండి ఐదు తరగతులకు ప్రవేట్లు చెప్పితే ఓ మూడు నాలుగొందలు వస్తోంది. అవి కూడా సమయానికే లేవు. వేసవి సెలవులు ఇచ్చేరని ఎటు పిల్లలటు ఊళ్ళకి పోయారు. చాలా కష్టంగా వుంది. పస్తులయినా ఎన్నాళ్లని పడతాం....'' అందామె. ఆమె చెప్పినప్పుడు కళ్ళలో నీళ్లు ఊరాయి. ముక్కు బుసబుసలాడింది. మనిషి వణకడం గొంతులోనూ కనపడింది.

పోలమ్మ లేచి నలుచుంది. మునుస్వామి పెద్ద భారాన్ని మోసి అలసి నటటు చెమట తుడుచుకున్నాడు. పోలమ్మే మాట్లాడింది.

''నీ పేరేమిటో గానమ్మా....నీ కొచ్చిన ఏడొందలయాభై తోటి బతకడం కనా కష్టమే కాదన్ను... కానమ్మా నాకొచ్చింది ఎంతో తెలుసా నూటేభై రూపాయలు. మరి నూటేభైతో బతకడం ఎంతకష్టమో ఈ కోరుట్లు ఎరగవు. ఈ లాయర్లు పొరగరు. నేపోతే పాతికేళ్ళుగా ఏటయినారో ఎలాగ బతకతన్నారో సూసిందా ఇడాకులు ఇవ్వడంతోటిసరా మున్సబు మొగిడికి....నాయుడు మొగిడికి అంతకంటే రాదంటారు. ఇవ్వలేదంతారు''.

మునుస్వామి అడ్డు తగిలాడు. ''నువ్వాగు పోలమ్మ, అయినా ఏం చేయమంటావ్. ఆదాయాన్ని భట్టే భరణం మనోవర్తి...పుష్ప...'' యువతితో ఏదో చెప్పబోయాడు.

''మరి లాయరుగారూ అనందుకి అయిదువేలు దాక అందుతుంది. అందులో పదో వంతు అయిదొందలు నాకు మరోవర్తి....'' పుష్ప అంది.

''బాగుంది బాగుంది...నేనే జడ్జీనయినట్టు. స్టేటిటిక్స్ నాతో చెప్తే ఎలాగ ఇప్పటికి ముప్పై ఏళ్ళుగ కూడా ఉద్యోగస్తుని భార్యకు అయిదొందల రూపాయలే మనోవర్తి! ప్రభుత్వం దాన్ని మార్చలేదు. కోర్టు అర్డర్



వేయలేదు. రివైజుడు పేస్కేల్సు వచ్చి జీతాలు పెరిగాయి. కాని మనోవర్తి పెరగలేదు'' అఖర్న ఏదో జోకు వేసినట్టుగా తనకు తనే నవ్వుతూ చెప్పాడు మునుస్వామి.

''నువ్వు జడ్జీవయినా మార్చవు...'' పోలమ్మ రోతగా అంది.

''మార్చకపోతే నువ్వేదులు తావా పోలమ్మా అయినా మీ నాయుడికి ఉద్యోగం పోయింది. నీకు మనోవర్తి ఇవ్వలేడట. నువ్వు పిటీషను పెడితే అతగాడ్ని అరెస్టు చేస్తారే గాని అయిదు పైసలయినా కోర్టునీకివ్వదు, బతకమని''న్యాయం చెప్పాడు మునుస్వామి.

''మనోవర్తివ్వకపోతే బతకడం మానీను. ఏటి లాయరు బావూ.. నీకా బయమక్కరలేదు. ఇన్నాళ్ళూ ఇచ్చిందాంతోటే బతికీ లేదు. నాకాలూ సేతుల్ని నమ్ముకున్నాను. కూలి సేసుకున్నాను. కూడొండుకున్నాను. నామాటకేంగాని బావ్, పిల్లడితోటి వున్నాది. ఆయమ్మ మీద దయసూపెట్టు. అతగాడి మీదపిటీషను పెట్టు. ఆ గోసిక్కురసయిన మనోవర్తేదో అందినట్టుగా సూడు...వస్తానమ్మా...మనవి కుక్కలు సింపిన బతుకులు...'' అన్న పోలమ్మ పుష్ప చెయ్యిపట్టుకు తడిమి వదిలింది. ఆప్యాయంగా చూసింది. లాయరుకు చేతులెత్తి దండమెట్టి అక్కడ్నుంచి కదిలింది.

మునుస్వామి ఊపిరి తీసుకున్న శబ్దం వినిపించింది.

పుష్ప తేరుకొని చూసింది.

''పుష్పా, మళ్ళీ నెల ఫస్టుకిరా, ఈలోగా నేను ఎంక్వాయిరీ చేసి, రిమైండర్ పంపిస్తాను, అనంద్‌కు లెటరు కూడా రాస్తాను లేదా కలుస్తాను...సరేనా...వెళ్ళిరా....'' మునుస్వామి చెప్పి కోర్టుహాల్లోకి వెళ్ళిపోయాడు. పుష్ప భారంగా ఇంటికి నడిచింది.

''పుష్పకి ఏం చేయాలో తోచడం లేదు. ఎందుకంటే కొడుక్కి డబ్బులు పంపి రెండు నెలలు దాటింది. మళ్ళీ ఇంతదాకా పైసా పంపడం కుదరలేదు. అసలుకి వస్తాయనుకున్న డబ్బులు రాకపోవడంతో అన్నీ వాయిదా పడ్డాయి. కాదు స్థంబించిపోయాయి. ఇంట్లో పప్పులూ... ఉప్పులూ...బియ్యమూ...నూనె...పంచదార అన్నీ నిండుకున్నాయి. ఇల్లంతా ఎవరో దోచేసినట్టుగా వుంది.

అలా దోచేసిన వారిని తలచుకొని కూర్చుండి పోయినట్టుగా కాళ్ళూ చేతులూ ఆడక కూర్చుండిపోయింది పుష్ప.

ఆనంద్ తలపుకి వచ్చాడు.

అతనితో మూడేళ్ల కాపురం. అది ముక్కలవ్వడమూ గుర్తుకు వచ్చింది. పదేళ్ల కిందట జీవితం కదలాడింది.

పుష్పతో పెళ్ళయ్యే నాటికి ఆనంద్‌కు ఉద్యోగం లేదు. పెళ్ళయిన ఆరునెలలకే ప్రైవేటు ఉద్యోగం వచ్చింది. మరో ఆరు నెలలకి అంటే పెళ్ళయిన ఏడాది తిరగకుండానే ప్రభుత్వోద్యోగం వచ్చింది. దాంతో ప్రెస్టేజి పెరిగింది. అంతకు ముందు తెచ్చిన యాభైవేలు కట్నం చాలా తక్కువగా ఆనంద్‌తో పాటు ఇంటిల్లిపాదికీ తోచింది. నిరుద్యోగిగా వున్నప్పుడు యాభై వేలు ఎక్కువనిపించలేదు. అయితే ఉద్యోగం వచ్చాక చెయ్యాల్సింది పెళ్ళి. లక్షణంగా లక్షకు పైగానే వచ్చును బేడ్‌లక్'' కొద్దిలో లాటరీ తప్పిపోయినట్లు శ్రేయోభిలాషులందురూ తెగ బాధ పడిపోయారు. ఆ బాధ చూస్తే ఆనందుకూ బాధనిపించింది. ఇంట్లో వాళ్ళకి మరీ బాధనిపించింది. అప్పటికీ కొందరనేశారు.

''ఈకాలంలో ఏదో ఒక ఉద్యోగం వుంటే చాలు లక్షలు కుమ్మరిస్తారు. ఒక్క ఏడు ఆగివుంటే మేమే ఇచ్చేవాళ్ళం''.

అన్ని మాటలు విన్నాక, ''ఇప్పుడు ఇవ్వకూడదా'' అనీ అనిపించింది ఆ కుటుంబానికి.

అడ్డుగోడలా తోచింది పుష్ప. గ్యాస్టవ్ సిలండర్‌తో పేలిపోతే బాగుణ్ణు, కాని పేలలేదు. కిరోసిన్ పోసి నిప్పు పెడితే బాగుణ్ణు. నిప్పు కాలలేదు. ఫేనుతో తాడు పెనవేసుకొని బిగుసుకుపోతే బావుణ్ణు బిగియలేదు. గొంతును రెండు చేతులూ పట్టి ఊపిరి దాటనివ్వకపోతే బాగుణ్ణు శాస ఆగలేదు!

ఆశ చావలేదు!!

చివరికి ఉద్యోగానికి కట్టడానికని మరో యాభైవేలన్నా కనీసం తెమ్మన్నారు. ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వలేమన్నారు. పుష్ప తల్లిదండ్రులు ఎలాగయినా తమ వల్ల కాదన్నారు. ఆనంద్ వచ్చిన ఉద్యోగం పోతుందన్నాడు. కాని పుష్ప నెలతప్పివుంది. ఇంక తప్పేదేముందు

''కట్నం తేకపోవడం నీ తప్పు. నీవల్లే వాడు పాడయిపోతున్నాడన్నారు''.

''రోజూ తాగి వచ్చేవాడు. పుష్పమీద పడి కొట్టడం, తన్నడం చేసేవాడు. ఇక్కడా అక్కడా అని లేదు. వట్టి మనిషి కాదా అనీలేదు.


చివరికి పిండం నెలల నిండకముందే నెత్తురు ముద్దయ ప్రసవించింది.

పుష్ప ఆరోగ్యం పాడయింది. కన్నవారిని తీసుకుపొమ్మన్నారు. తీసుకుపోబోతే 'కోడల్ని తెచ్చుకున్నది కాపురానికా, లేదు వీల్లేదన్నారు. 'డబ్బుతో అయితే తీసుకువెళ్లడమైనా... రావడమైనా.... అరుగు తొక్కడమైనా!' అని నిర్ధారించారు.

కూతుర్ని వదిలి, కూతురు పెళ్ళి అప్పుని వదల్లేక ఏడ్చుకుంటూ పుష్ప తల్లిదండ్రులు వెళ్ళి పోయారు.

మరో రెండేళ్ళలో పరిస్థితులు మారక పోయినా, బలవంతపు కామ కోరికల కింద శరీరం నలిగి నజ్జయి పుష్ప గర్భవతయింది. వట్టి మనిషి కాకపోవడం వల్లే తన గట్టి కోరక నెరవేర్చుకో గలిగాడు ఆనంద్.

కడుపులో బిడ్డని కడుపులోనే కరిగించేస్తామన్నారు. తప్పి పుట్టినా గొంతుల్లో వడ్ల గింజ పడేస్తామన్నారు. బలమైన పిండమయి బతికినా గొంతునులిమి చంపుతామన్నారు.




అవన్నీ ఆగాలంటే, బిడ్డ బతకాలంటే... బతికిన బిడ్డను చావకుండా చూడాలంటే...అన్నిటికి ఒకటే మార్గం అన్నారు. అవి విడాకులు! విడాకులు ఇష్టపూర్వకంగా అంగీకరించి ఇవ్వడం అని తేల్చారు.

పుష్ప మూడేళ్ళ జీవితానికే ముసలయిపోయింది. విసుగెత్తిపోయింది. అలసిపోయింది. అవిసిపోయింది.

శారీరక మానసిక హింస 'రెగ్యులర్ డైవర్స్' లెక్కల్లోకొచ్చినా విడాకులు వచ్చేసరికి ఏళ్ళు గడుస్తాయని లెక్కగట్టి దాన్ని 'మ్యూచివల్ కన్సెంట్' డైవర్స్ కింద పరస్పర అంగీకారంతో ఆరునెలల్లో విడాకులు వచ్చాయి.

అప్పుడూ మునస్వామే వున్నాడు. మేమయినా, కోర్టులయినా కలిసి వుండమనే చెబుతాయి. విడిపోమని చెప్పవు. విడిపోతామన్నా ఒప్పవు. పీరియడ్ కేటాయిస్తుంది. ఇదంతా ముస్తాబు. అందమైన ముస్తాబు చెరిగిపోవడం బాధే. అయినా కలతలయితే ఎవ్వరయినా తీర్చేస్తారు. కలిసి కాపురం మాత్రం చెయ్యించడం ఎవ్వరివల్లా కాదు. అంచేత మనోవర్తి అందుతుంది. దాంతోనువ్వు హాయిగా వుండొచ్చు. పిల్లాడు తోడున్నాడు. నేచురల్‌గార్డెన్ మీరే కాబట్టి మీదగ్గరే వుంటాడు ఈ ఐదేళ్ళు. ఆ తర్వాత తండ్రికి చెందుతాడు' అన్నాడు.

పిల్లాడుకిప్పుడు అయిదేళ్ళు నిండాయి. ఆనంద్ వచ్చి తీసుకుపోతాడేమో అని బెంగనిపించింది. కాని ఆనంద్‌కి కొత్త పెళ్ళాం, పిల్లలు ఉన్నందుకేమో మరి రాలేదు. అయితే పుష్ప తల్లిదండ్రులు మాత్రం ''పిల్లాడ్ని చూసినపుడల్లా నీకు గత జీవితం గుర్తుకొస్తుంది. రోజూ నువ్వు బాధ పడ్డమెందుకు, మా దగ్గరే వుండనీ'' అని పిల్లాడ్ని తమతో తీసుకుపోయారు.

నెలకు మూడు నాలుగొందలయినా పుష్ప పంపిస్తూవుంటుంది.

తల్లిదండ్రులు రమ్మన్నా, పెళ్ళి కావలసిన పిల్లలున్నారు, వాళ్ళ భారానికి తనెందుకు అదనం కావాలనివెళ్ళలేదు. స్వతంత్రంగానే

వుంటోంది.

తేరుకోలేని దెబ్బ తీసిన జీవితం వల్ల మళ్ళీ వివాహ ప్రయత్నమే తలచలేదు. పైగా ఎదిగిన కొడుకున్న తనని, ఎవరయినా చేసుకుంటారనీ తలచలేదు. ఇంకా కట్నం, కన్నెత్వం ఎలానూ లేవు కాబట్టి ఎవ్వరి భాగస్వామ్యం లేక ఒంటరిగానే వుంటోంది.

ఆనంద్ ఇచ్చిన నెలనెలా మనోవర్తి మొదట్లో తీసుకోవడానికి అసహ్యం వేసింది. కాని మనోవర్తి హక్కుగా తోచింది.

ఇచ్చిన యాభైవేల కట్నానికి వడ్డీ డబ్బు మనోవర్తి డబ్బుకి నాలుగురెట్లు వుంటుంది. ఆ విధంగా తూచినా అన్యాయమే! అయినా యవ్వనాన్ని... శరీరాన్ని, కన్నెత్వాన్ని, జీవిత మాధుర్యాన్ని... ఇలాఅన్నింటిని ధ్వంసం చేసి 'కప్పం' కట్టడమా మరి కప్పాన్ని 'కానుక'గా ఎందుకు తలచారో....' భరణంఅని ఎందుకన్నారో.... మనోవర్తి అని మభ్యపెట్టారెందుకో

ఏది ఏమయినా హక్కుగా ఆధారంగానే మనోవర్తిని పుష్ప భావించింది. అయితే ఏ ఆధారం లేకుండా చేసింది కూడా మనువే. మనువయ్యాక తనువు ఇంటి నాలుగ్గోడలమధ్య మగ్గిపోయింది. ఉత్సాహమూ రెండూ కోల్పోయింది. నిత్యదాడికి గురయిన శరీరం నీరసించి, కన్నీళ్ళు తప్పితే చెమటోడ్చడానికి పనికిరాకుండా చేసింది.

వీటన్నిటికి రూపమే మనోవర్తి! అది దయాదాక్షిణ్యం కాదు అనుకుంది. 'ఎందుకు మూడు నెలలుగా మనోవర్తి' అందలేదో మళ్ళీ ప్రశ్నించుకున్నా పుష్పకు జవాబు దొరకలేదు.

డబ్బు అవసరం పెరిగి చేబదులుగానో, వడ్డీకిందో ఇప్పించమని కోరుదామని పుష్ప తన స్నేహితురాలు లత దగ్గరికి వెళ్ళింది.

లత భర్త చనిపోయాడు. లతదీ పుష్పలాంటి జీవితమే. అందుకనే ఒకరి కష్టనష్టాలు మరొకరికి అర్థమయ్యేవి. ఒకరి సుఖ దుఃఖాలు మరొకరికి అవుసరమయ్యేవి.

పుష్ప వెళ్ళేసరికి లత ఇంట్లోనే వుంది. కాని ఎక్కడికో బయలుదేరడానికి సిద్ధంగా వుంది. పుష్పని చూడ్డంతోనే 'ట్రెజరీ దాకా రా, పెన్షన్ తీసుకోవాలి. తర్వాత వచ్చేద్దాం' అంది లత.

ఇద్దరు బయలుదేరారు.


''ఏమిటి పదోతేదీ లోపల కదా, మరి దేంటిప్పుడు... అర్థం కానట్టు అడిగింది పుష్ప.

''ఏం చేస్తాం నేను బొట్టూ, పూలూ పెట్టుకున్నాను....ప్చ్.... అదే కారణం...'' లత నిట్టూర్చుతూ అంది. పుష్పకేమీ అర్థం కాలేదు. అదే విషయం ప్రశ్నించింది.

''ఇంటివాళ్ళు మొగుడు పోయాక ఎందుకని బొట్టు చెరిపేశారు. పూలు తీసేశారు. నేను స్వతంత్రంగా వుందామని నిర్ణయించుకున్నాక నాయిష్టంతో మళ్ళీ బొట్టూ, పూలు పెట్టుకుంటున్నా, తెలుసుగదా... ఆ ట్రెజరీ ఆఫీసరు ''కుదరదమ్మాయ్'' అన్నాడు. ''ఏం'' అంటే నువ్వెవరితో వున్నా, పెళ్ళి చేసుకున్నా పెన్షన్ ఇవ్వడానికి రూల్స్ లేవు. ఒప్పుకోవు. అంచేత నీ వాలకం మార్చుకోమన్నాడు..'' లత ఆగి పుష్పవేపు చూసింది. పుష్ప ముఖంలో అర్థం అయ్యీ, అవనీ ప్రశ్నలు.

''అంటే నువ్వు వాటిని తీసెయ్యాలి'' అమాయకంగా ప్రశ్నించింది పుష్ప.

''ఈ దేశంలో విధవరాలు అంటే అలా వుంటుంది. ఇలా వుండాలి''




అనే ఒక పద్ధతి వుంది కదా. నేనా పద్ధతిలో నేను. నేనే కాదు పెళ్ళయి పట్టుమని పదేళ్ళు కాపురం చేయని అమ్మాయిలదీ ఇదే పరిస్థితి. పోయిన వాళ్ళ కోసం ఏడ్చినన్నాళ్ళు ఏడుస్తాం. బాధ పడతాం. కాని వయసుడిగిపోయినట్టు, ముసలితనం ఆవహించినట్టు ఇంక జీవితమే లేనట్టు వుండడం... అందుకని అనుమానం... దాంతో ఎంక్వయిరీ, ఇదిగో పెండింగ్....'' లత చెప్పింది.

పుష్పకు జీర్ణించుకోవడం కష్టంగా వుంది.

''పోనీ.... తెల్ల చీర కట్టుకొని గుండు గీయించుకొని రమ్మనలేదు...'' లత ఎలా నవ్వగలుగుతోందో పుష్పకు వింతగా వుంది.

లత మనస్తత్వం ఎరిగినదయినా ఇలాంటి స్థితిలో నవ్వగలగడం అంత తేలికయిన విషయం కాదనుకుంది పుష్ప.

తర్వాత పుష్ప మరేమి అడగలేకపోయింది.

''మీదింకా కాలేదండి. ఆఫీసరు గారూలేరు...'' అదే విభాగపుక్లర్క్ నములుతున్న కిళ్ళీమింగుతూచెప్పాడు.

''ఎప్పుడవుతుంది'' లత అడిగింది.

''ఎప్పుడంటే ఏం చెబుతాం పెండింగ్‌లో వున్నవి. అయినా మీకా కొత్త రూల్స్ గాని పద్ధతులు తెల్సుకోరు. అన్నీ మేం చెప్పలేం... పనులు చేయించుకోగలగాలి'' కసాబిసా నమిలినట్టుగానే వుందామాట.

లత ఏదో అనబోయింది. కాని ఓ ముసలి ప్యూను సైగ చేస్తూ పక్కకి పిలిచాడు. లత వెనకాలే పుష్ప కూడా నడిచింది.

ముడతలు పడ్డ ముఖంతో అన్ని దిక్కులూ చూసి,

''...అమ్మా....నేను చెప్పింది విను. నువ్వు నాకుతుర్లాంటి పిల్లవని చెబుతున్నాను. ఇక్కడాఫీసుల్లో పద్ధతులు... అంటే.... ఆ... మామూళ్ళవీ లంచాలూ ఇవ్వడమే కాదు'' ఆగిపోయాడు ప్యూను.

చెప్పమన్నట్టుగా చూసింది లత.

''నేను ఒక తండ్రినే అయినా... చెప్పలేను... అదే.... ఆఫీసరు బాబులకి ఇమ్మన్నదిస్తే అంటే వాళ్ళ కోరికలు తీరిస్తే... రాత్రులు గడిపితే ఏ ఇబ్బందీ వుండదు... ఇక్కడ మొగుడు కష్టపడిన సొమ్ము పి.ఎఫ్... అగడం బుగడం అన్నీ రావాలంటే తప్పదు. లేదంటే చచ్చిందాక తిప్పుతారు. చాలదూ అంటే ఎవరితోనో వున్నట్టు పెళ్ళయినట్టు రిపోర్టు వచ్చిందని... ఎంక్వయిరీలనీ...'' మరి చెప్పలేకపోయాడు ముసలాడు.

లత స్తబ్ధించిపోయింది.

పుష్ప స్థాణువైపోయింది.

తన పని అయిపోయినట్టు ప్యూను వెళ్ళిపోయాడు.

కొద్దిసేపు చేతకాని వాళ్ళలా నిలబడిపోయినా, లత తేరుకుని 'రావే' అని పుష్ప చేయి పట్టుకుని పెన్షన్ విభాగం దగ్గరకు వెళ్ళింది. లత రావడం చూసి తలెత్తి చూశాడా క్లర్క్.

''ఎంక్వయిరీలు, పెండింగ్‌లూ వేగం తేల్చుకోండి. లేదంటే ఏం చేస్తారో చేసుకోండి. మేం ఏం చేయగలమో మేమూ చేస్తాం. మీ ఆఫీస రొస్తే ''లేకపోవడంతో బతికిపోయావ్‌రా గాడిదా'' అన్చెప్పండి. రాకపోతే అంతు చూస్తా...'' అంటూ లత ఎర్రబడ్డ ముఖంతో గట్టిగా అరిచింది. ఆ క్లర్కే కాదు స్టాఫంతా గుడ్లు నిలేసి నిలబడి పోయారు. లత పుష్ప చేయిపట్టుకొని బయట కొచ్చేసింది.

పుష్పకి ఆశ్చర్యం కంటే ఆనందంగా కూడా అనిపించింది.

ఇద్దరూ ఇంటిదారి పట్టారు.

పుష్ప పరిస్థితిని చూస్తూ వుండి లతను డబ్బులు అడగలేకపోయింది.

పుష్ప కొడుక్కి ఐదొందల రూపాయలు ఎమ్.వో. చేయగలిగింది. ఆమె మనసు కుదట పడ్డది. అందుకు కారకుడయిన వేణునికి మనసులోనే పలుమార్లు కృతజ్ఞతలు చెప్పుకుంది. బయటకు థాంక్స్ అని చెపుదామన్నా భయపెడుతాడు. ''అంటే.....థాంక్స్...కృతజ్ఞతలు చెప్పేస్తే తీరిపోయిందనేనా'' అంటాడు వేణు.

వేణుమీద అభిమానం నిండింది. మనుష్యుల మీద అపనమ్మకమూ అసూయ కలిగినపుడు వేణులాంటి వాళ్లే దాన్ని కొద్దిపాటయినా తుడిచి వేయగలుగుతారు.

వేణు లతకి మిత్రుడు. లత పెనిమిటికి చిన్ననాటి మిత్రుడు. ఏదో యుద్ధంలో ఓడిపోతున్నట్టు కన్పిస్తున్న వేణు కళ్ళలో రేపటికయినా గెలుస్తామన్న ధీమా, ఆత్మవిశ్వాసం కన్పిస్తాయి. ఏవేవో పుస్తకాలు ఎక్కువగానే చదువుతాడు. లతకీ పుష్పకీ చదవమని ఇస్తాడు. లత బాగానే చదువుతుంది. పుష్ప చదివింది తక్కువే. అయితే వేణు నాలుగయిదుసార్లు అరెస్టు కూడా అయ్యాడు. ఎందుకో వేణుగురించి తెలియని బెంగ వెంటాడుతోంది పుష్పని. ఏదయినా చెప్పుకోవాలనీ అన్పిస్తుంది.

అందుకే వేణు ఇప్పుడు ఎదురుగా వుండడంతో తన విషయాలు, లత విషయాలు చెప్పింది పుష్ప.

వేణు ఏదో ఆలోచిస్తూ వున్నాడు.

పుష్ప అతనివంకే తదేకంగా చూసింది. అలసినట్టుంది అతగాడి ముఖం. తీరికలేదేమో గడ్డం బాగా పెరిగిపోయినా, అసహ్యంగా లేదు. ఆ కొద్దిపాటి లోతు కళ్ళకి అందంగానే వుంది. తెల్లని చక్కని పలువరుస ముచ్చటగా వుంది, దానికితోడు బొద్దు మీసం.

వేణు బాగున్నాడనుకుంది. వేణు రోజూ వస్తే బాగుణ్ణు అనుకుంది. తన బాధలన్నీ ఆలోచనలకెత్తి వేణుమోస్తుంటే తను మాత్రం గుండె బరువు దిగిపోయినట్టు హాయిగా ఊపిరి పీల్చుకుంది.

అంతలోనే వేణు మీద జాలేసింది. కాకపోతే అప్పుడే వచ్చినతనికి అన్ని విషయాలు చెప్పి విశ్రాంతికి గురి చేయడం నేరమనిపించింది. ఎప్పుడు తిన్నాడో, ఏమో అనుకొని గబగబా వంట చేసింది. వడ్డించాక 'తిందురు రండి' పిలిచింది.

వేణు స్నానం చేసి భోజనానికి కూర్చున్నాడు.

''నువ్వూ చేసెయ్యి'' అంటూ వేణు అడగడంతో పుష్ప తనూ కూర్చుంది.

ఇద్దరూ భోజనాలు పూర్తిచేశారు. అప్పటికి సమయం రాత్రి పది కావచ్చును. గదిలో రెండువేపులా రెండు పక్కలు పరిచింది పుష్ప.

''చదువుతారా'' అడిగింది.

''లేదు...వేకువన బయలుదేరి పోవాలి, కొంచెం లేపుతావు సుమీ'' అన్నాడు పక్కమీద వాలుతూ వేణు.

బల్బు ఆర్పి, నైట్ బల్బు వేసింది పుష్ప. తను మరో పక్కమీద చేరగిలబడింది. కొద్ది సేపు నిశ్శబ్దం.

''మళ్ళీ ఎప్పుడొస్తారు'' పుష్ప అడిగింది.

వేణు ఆ ప్రశ్నకు సమాధానమివ్వకుండా ఆర్థిక స్థితి గురించి అడిగాడు. లాయర్ని కలవమన్నాడు. కారణం తెలిశాక ప్రొసీడవొచ్చు నన్నాడు. పిల్లాడి గురించి బెంగవద్దని చెప్పాడు. తను చదివిన పుస్తకాల గురించి, తనని నిలేసిన పాత్రల్ని గురించి పరిచయం చేశాడు. అన్నీ అయేటప్పటికి పన్నెండయ్యింది.

వేణు ఆవలింత తీసి కళ్ళు మూసుకున్నాడు.


గదినిండా మసక వెలుతురు వింతగా వుంది.

పుష్ప పడుకుందేగాని నిద్రపట్టడం లేదు. ఇటూ అటూ దొర్లింది. వేణు వేపు చూసింది. కదలిక లేదు.

పుష్పలో ఎన్నాళ్ళుగానో అణచివేయబడి, ఛిద్రం చేయబడి వున్న కోరిక చిగురులు వేసింది. వళ్ళంతా తేలికయిపోతూ నరాలు వినపడని

సమస్యల గురించి మీరిప్పుడు ఆలోచించవద్దు

జిన్‌సంగ్ కలిసిన ఫాంథర్ 69 క్యాప్సూల్స్ తీసికొని
సంతృప్తికరమైన దాంపత్య సుఖాన్ని మీ సొంతం చేసికోవచ్చు




ధ్వని చేయడం ఆమెకు వినిపించింది. తన శ్వాస తనకే పెద్ద శబ్దమై గదిలో నిశ్శబ్దాన్ని తరుముతోంది. లేచి కూర్చుంది. వేణుని సమీపించి మళ్ళీ వెనక్కి వచ్చేసింది.

బలవంతాన పడుకోబోయినా వల్లకాలేదు. లేచి వెళ్ళి వేణు పక్కనే చేరగిలబడింది. వేణు కదిలాడు. కళ్ళు తెరిచాడు. ఉక్కిరిబిక్కిరయిపోయింది. వేణు కూడా బలంగా తన చేతుల్తో దగ్గరికి లాక్కుంటూ పుష్పని కౌగిలిలో ఇముడ్చుకున్నాడు.

సముద్రపు అలల్లా హోరులెత్తిన కోరికలు తీరం దాటాయి.

ఆకాశంలోని చంద్రుడు ఆకతాయిగా కిటికిలోంచి చూడబోయి, వల్లకాక వెన్నెల్ని జారవిడిచాడు.

ఆ మాటలు విన్నాక పుష్ప మెదడూ శరీరం గడ్డకట్టుకుపోయాయి.

''వదిలేసినోడి పెళ్ళాం ఎవడితో పోతే ఏమిటి'' అనేది పాత సామెతయితే కావచ్చును. చట్టం ప్రకారం ఆ సామెత చెల్లదు. ''వదిలేసిన దాని మొగుడు ఎవరితోపోతే ఏమిటి'' అనేది నేటి సామెత... చట్టం సామెత కూడా'' మునుస్వామి ముఖంలో నవ్వు మాయం కాలేదు.

లతకి విషయం అర్థమవుతూ వుంది.

కోర్టు కాంపౌండులోనే వేరుసెనక్కాయలమ్ముకుంటున్న పోలమ్మ పుష్పని చూడ్డంతోనే వచ్చి అక్కడే నిలబడింది.

అయితే టాయమ్మకి మనోవర్తి రాదంటావా'' పోలమ్మ అడిగింది.

''రాదు... ముమ్మాటికీ రాదు. చట్టం కూడా అతగోడి తరపునే వుంది. మనోవర్తి ఇంక ఇవ్వనవసరం లేదని తిరిగి పిటీషన్ పెట్టాడాయన...'' మునుస్వామి చెపుతూ వున్నా పోలమ్మ ఆగలేకపోయింది.

''ఎందుకు'' అడిగింది.

''ఎందుకంటే... నీకు బోధపడాలంటే నే చట్టమంతా చదవాలి నీ ముందర. ఈ అమ్మాయి విడాకులు తీసుకొని ఉంది గదా, మరొకరితో సంబంధాలు పెట్టుకోవడంతో ఇదంతా వచ్చింది'' అన్నాడు మునుస్వామి.

మునుస్వామి చూపు చులకనగా వున్నా, పోలమ్మ ఆగలేదు. తను అడగాలనుకున్నది అడిగింది.

''మరి ఆ ఆనందుబాబు ఇడాకులు తీసుకోలేదా ఇంకొకర్తిని చేసుకోలేదా ఈయమ్మయితే సేసుకోలేదు, అదవా సేసుకుంతే తప్పేటొచ్చింది అతగాడు పెళ్ళాం పిల్లల తోటి రవ్వుగున్నాడు. సేనా ఇవతలోలు మనుషులు కారా ఈలకి సీమూ, నెత్తురూ వుండదా పులుపూ కారమూ తినరా...'' ఇంకా బజాయించి అడిగేదే మునుస్వామి ముసలి దానికా అవకాశమివ్వలేదు.

''నిజమే... కాని... మనోవర్తి చెల్లిస్తున్నాడు గదా...'' అన్నాడు మునుస్వామి.

''బాబూ... ఒక మాటంతాను కోపమొద్దు. నీను ఏ దొంగల్ల దోపల్లపడో ఎలగొకలాగ దిబ్బయిపోయి నెలకో అయిదొందలు టంచనుగిస్తాను. ఆ బాబుగాని, నువ్వుగాని కాపురం సెయ్యడం మానియ్యండి సొస్తాను...'' పోలమ్మ గొంతు ఉక్రోషంగా నిండి వుంది.

''ఆ కాలంలో పుట్టలేకపోయావా చట్టం నువ్వే రాసేద్దు...'' నవ్వుతూ ముసలిదాని గంపలోని శనక్కాయలునములుతూన్నాడు మునుస్వామి.

''పుష్ప ఎవరితోనే సంబంధం పెట్టుకుందా ఎవరన్నారు'' సహనంతో అంతదాకా ఆగిన లత అడిగింది.

''అవతల క్లయింటమ్మా... ఆనంద్... ఆయన మా నోటీసుకు రిప్లై అలా ఇచ్చాడు. ఎవరోవేణుట. చాన్నాళ్ళుగా వుందిట. గుట్టుగా పెళ్ళి కూడా చేసుకున్నారట...'' ఇంకా మాట్లాడేవాడే. మునుస్వామికి లత ఆ అవకాశమివ్వలేదు. ''ప్లీజ్ స్టాప్ ఇట్'' ఆ పదం పదంలా లేదు, పెద్దకేకలా వుంది.

మునుస్వామి నోరు మూసుకున్నా, కళ్ళు తిప్పాడు. నల్లకోటును తడుముకున్నాక ధైర్యం వచ్చిందేమో- అంతకంటే కోపం కూడా. దాంతో గొంతు పెంచి,

''నా మీద కేకలు వేస్తారేం మీరెంత గొంతుచించుకున్నా, అదిక్లయింట్ ఆరోపణ. మీరూ రిప్లై ఇవ్వండి. ఎంక్వయిరీ జరుగుతుంది''.

''పుష్పా! నిజమా...'' అడగలేక అడిగింది లత.

పుష్పకళ్ళల్లో నీళ్ళూరుతున్నాయి తప్పితే మాట రావడం లేదు. దుఃఖం... ఏడుపు.. కోర్టు గగ్గోలులో ఎవరు ఎవర్నీ పట్టించుకోవడం లేదు. పోలమ్మ మాత్రం గంపపక్కన పెట్టి సముదాయించింది. లత మరోపక్క కొద్దిసేపటికి కళ్ళు పైట చెంగుతో తుడుచుకో ప్రయత్నించింది పుష్ప.

''మనిషి జలమ్మెత్తాక మనిషిలా గుండకపోతే రాయలా గుండడం ఎవరితరం అసలు మనిషేకాదు ఏ జీవమయినా పట్టిందగ్గర్నుంచీ ఆకలంటాది. నిద్రంటాది. భయ్యమంటాది. అలాగే వయసు మీదడితే కావము అంతాది. ఆకలి, నిద్దర, బయ్యం. కావము ఇవేవీ లేకంట శరమ్మ లేదు. శరమ్మ లేకంటూ జీవి లేదు. పేణం లేదు'' ముప్పు ఏళ్ళుగా శీలవతిగా... నిర్బందంగా వుండిన పోలమ్మ మగ్గిపోయిన జీవిత అనుభవంతో ఆ మాటలు అన్నది.

మునుస్వామి మొదటిసారిగా ఈ దఫా తలదించుకున్నాడు.

మళ్లీ పోలమ్మే అంది.

''ఇడాకులు మనుషుల్ని ఎడం చేస్తాయి. దూరమెడతాయి తప్పితే పూరా సంబంధాలు తెంపనేవు. తెంపితిలగ జరగాజరగవు''

ఆ మాటలు అక్కడి వాళ్ళని ఆలోచనల రూపంలో చాలా దూరం తరిమికొట్టాయి. పుష్ప ఆలోచిస్తోంది. లత ఇంకాస్త దూరం వెళ్ళింది.

మునుస్వామి ముసిలిదానికెన్నితెలివితేటలున్నాయో కలిసుంటే

నాయుడ్నిమాపీసున్ను...'' అని మాత్రమే అనుకున్నాడు. అతగాడికేదో గర్వభంగమయినట్టుగా వుంది. న్యాయవ్యవస్థే ఓడిపోయినట్టు అనిపిస్తున్నది. అందుకే భరించలేకుండా వున్నాడు. అలాగని నోరు ఇప్ప లేకుండా కూడా వున్నాడు.

''అయిదేళ్ళు కాపురం సేసి కాదన్నాడు నాయుడు. నాకయితే ఎవుల్నయినా పెళ్ళిసేసుకొని నాయుడి తల తీసినంత పని సేద్దుమా అని వుండీది. మా పల్లెలంట నాయుడి పెళ్ళాన్ని ఏలుకొనే దయిర్యం గల మొలతాడు గట్టిన మగోడు లేపోండు. అందరూ సాటుగ రమ్మన్నోళ్ళే. నలుగుర్ల నా సెయ్యి పట్టుకోడానికెవుడూ ముందుకురాలే. ఎందుకంటే నాను కన్నెరికం లేనిదాన్ను. పిల్లలుకూడా పుట్నారేమో... పడక సుకానికి తప్పితే పెళ్ళాంగా సెప్పుకోడాని సిగ్గుసేటయిన దాన్ను. దీనంతటికి మూలపురుషుడు నాయుడు. ముష్టి మనోవర్తితో బతుకు తీరిపోద్దా. తీరిపోద్దంటాది కోరుటు. తీరిపోద్దంటాది నేయం. ఈ లాయర్లంతే సెపుతారు. అంతకెక్కువ సెప్పలేరు. మనకీ పేణం వుందనీసి, దానికో శరమ్ముందనీసి అనుకోరు. ఉప్పూ, కారం తిన్న ఒల్లు సచ్చిపోయే అంటే మటకు సచ్చిపోద్దా సచ్చిపోదు. సంపుకు తింటాది, కాలుసుకుతింటాది. అప్పుడెప్పుడో మా తాతలనాడు సహగమన మనీసి బతికుండగా ఒక్కసారే బూడిదయిపోయివోళ్ళు, ఇప్పుడది పోలేదు. రోజూ కాలిపోడమే... బుగ్గయిపోడమే...'' పోలమ్మ ఒళ్ళంతా వణికింది.

విడాకులు పొందినా భార్య సొంత ఆస్తి! దాని మీదెవడు చెయ్యివెయ్య కూడదు. నీడపడకూడదు. ఒకసారి తాళి కట్టిన నేరానికి జీవితాంతం కట్టుబడి ఉండాలి. అలా కట్టుబడి వుండడానికే నిర్బంధించడానికే... మనోవర్తి! అందుకే భరణం చెల్లిస్తారు. దానికీ చట్టాలు కోర్టులు కాపలా కాస్తాయి!

మనిషిపోయినా సొంత ఆస్తి! దాని మీదెవడూ చెయ్యివెయ్యకూడదు. నీడపడకూడదు. కొన్నాళ్ళయినా కాపురం చేసినందుకే ఒంటిగా జీవితంతం కట్టుబడి ఉండాలి. అలా కట్టుబడి వుండడానికే కట్టి పడెయ్యడానికే వితంతు పెన్షన్! అందుకే భృతి చెల్లిస్తారు. దానికీ చట్టాలు కోర్టులూ కాపలా వుంటాయి.

మగవాడి శాశ్వత ఆస్తి ఆడది!

వేరే కాపురం చేస్తూ విడాకులు ఆశిస్తాడు. చచ్చిపోయినా సరే ఆనవాళ్ళు లేకుండా శాసిస్తాడు. కట్టడి చేస్తాడు.

తనకు తప్ప ఎవరికీ చెందకూడదన్చెప్పి ప్రాతివ్రత్యంతో పోతే పరవా లేదంటాడు. పరాధీనత కావాలంటాడు.


ఇవో... ఇలాంటివో ఆలోచనలతో లత, అందులో చాలా అర్థమయిన పుష్ప... అనుభవం కొత్త పాఠాల్ని బోధిస్తున్న పోలమ్మ.


నల్లకోటు కనిపించలేదు న్యాయం లాగే!

కోర్టు ఆవరణలో ఏదో స్త్రీల గుంపు!

అటు నడిచారంతా, పోలమ్మ నినాదం అందుకుంది. వెనకాలే లతా పుష్పా కూడాఆ! అలసిపోయిన గుండెలు అరవడం వల్లకొంత భారాన్ని దించుకుంటున్నాయి.


ఒకవేళ మీరు బట్టతల కలిగి స్థూలకాయంతో
మరియు పొట్టిగా ఉన్నట్లు అయితే
ఇంకా ఆలస్యం ఎందుకు





ఎత్తుపెరుగుట
సర్జరీ మరియు మెడికేషన్ లేకుండా కొన్ని నెలల్లోనే మీ ఎత్తు 3 వరకు పెంచుకోవచ్చు.

మొటిమలకు మరియు మచ్చలకు చికిత్స నాన్ సర్జికల్ అయినటువంటి మా అడ్వాన్స్డ్ ట్రీట్‌మెంట్స్‌తో ముడతలు, పిగ్మెంటేషన్ మొటిమలు మరియు మచ్చల బారినుండి రక్షణ పొందండి.

ఎప్పటికి యవ్వనంగా ఉండటం కోసం మమ్మల్ని సందర్శించండి

ఇతర ముఖ్యాంశాలు
★ శాశ్వత కాస్మాటిక్ మేకప్ (ఒక సిట్టింగ్)
★ పులిపిరివ ంరియ ుు మచ్చల శాశ్వత తొలగింపు
★ కాంప్లెక్షన్ ట్రీట్ మెంట్
★ ఎలక్ట్రాలిసిస్
★ శాశ్వత వెంట్రుకల తొలగింపు
★ బ్యూటీ ట్రీట్‌మెంట్
★ కంటి క్రింద ముడతలు మరియు నల్లటి వలయాల తొలగింపు
★ అరోమా థెరఫీ

తక్కువధరకే నాన్-సర్జికల్ ట్రీట్‌మెంట్, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు

బట్టతల హెయిర్ వీవింగ్ అమెరికన్ హెయిర్ బాండింగ్
ముునుముుందు ఇతర త్రా సర్వీసింగ్ అవసరంలేని లేటెస్ట్ నాన్ సర్జికల్ హెయిర్ వీవింగ్ టెక్నిక్, మీరు దువ్వుకోవచ్చు, షాంపూ వాడవచ్చు. మరియు మీ జుట్టును స్టయిల్‌గా వూర్చుకోవచ్చు.

★ దిల్‌సుఖ్‌నగర్ బస్‌డిపో ఎదురుగా, ఆంధ్రబ్యాంక్‌పైన, దిల్‌సుక్‌నగర్, హైదరాబాద్.
ఫోన్: 4065952

UNIQUE'S

చిరునామాలు: 408, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, కమ్మ సంఘం ఎదురుగా, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్-3750419 ★ 1ఎ, బేస్‌మెంట్ మినర్వా కాంప్లెక్స్, సికింద్రాబాద్. ఫోన్:7818322 ★ హెడ్‌ఆఫీస్: 2వ లైన్, సాంబశివపేట, నాజ్‌సెంటర్, గుంటూరు, ఫోన్:222584 ★ సిరిపురం టవర్స్, 3వ అంతస్తు, జి-7, సిరిపురం జంక్షన్, వైజాగ్, ఫోన్ 545787